P-01_Layout 2 03-Aug-26 11:02 PM Page 1

RNI NO.TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?


విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

వరంగల్ | సంచిక 301 | సంపుటి 4 | మంగళవారం | 04-08-2026 | పేజీలు 4 | వెల 3/-





## కేసముద్రం మండలంలో ఓ ఆదర్శ గ్రామానికి

# ఆటంకం

### బడి రూపురేఖలు మార్చిన ఊరికి 'చీడపురుగు'లా ఉపాధ్యాయుడు

- రూ.2.5 కోట్లతో మోడల్ స్కూల్‌గా మారిన బడిలో అలజడి
- జర్నలిస్టునంటూ బెదిరింపులు, విద్యార్థుల్లో క్రమశిక్షణా రాహిత్యానికి ప్రోత్సాహం
- గతంలోనూ జీరో ఎన్‌రోల్‌మెంట్ రికార్డు.. రెండుసార్లు సస్పెండ్ అయిన చరిత్ర
- పార్టీలకు భజన.. విధుల పట్ల నిర్లక్ష్యం
- అంతా నా ఇష్టం.. ఉన్నతాధికారులు నన్ను ఏం చేయగలరు అంటూ సవాల్
- బాధ్యతారాహిత్యమైన ఆ ఉపాధ్యాయుడిని బదిలీ చేయాలని గ్రామస్తుల డిమాండ్

కేసముద్రం, ఆగస్టు 3 ( ప్రభాత గమనం ):

రాజకీయాలకు అతీతంగా, శ్రమశక్తిని నమ్ముకుని ఊరంతా ఏకమై అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసముద్రం మండలంలోని ఓ ఊరు నేడు జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. కష్టం వస్తే ఊరంతా ఒక్కటై పరిష్కరించుకునే సామరస్యం, ప్రభుత్వ బడిపై అపారమైన ప్రేమ కలిగిన ఆ గ్రామస్తులు ఉపాధ్యాయులతో భుజం భుజం కలిపి, ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో మూతపడే స్థితికి వచ్చిన పాఠశాలను, ఏకంగా 160 మంది విద్యార్థులతో కళకళలాడేలా తీర్చిదిద్దారు. గ్రామస్తుల ఈ సమిష్టి కృషిని గుర్తించిన ప్రజాప్రతినిధులు ఆ పాఠశాలకు రూ. 2.5 కోట్ల వ్యయంతో నూతన భవనాన్ని సైతం మంజూరు చేశారు.అయితే, ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యనందిస్తున్న ఈ బడికి ఇప్పుడు ఒకే ఒక్క ఉపాధ్యాయుడి వల్ల తీవ్ర ఆటంకం ఏర్పడింది.మూడు సంవత్సరాల క్రితం ప్రమోషన్ పై ఈ పాఠశాలకు వచ్చిన ఆ ఉపాధ్యాయుడు బడి నిర్వహణను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తానూ గతంలో జర్నలిస్టుగా పనిచేశానని, తనకు జర్నలిస్ట్ లు తెలుసంటూ చెప్తూ, తోటి ఉపాధ్యాయులను, హెచ్ఎంను నిరంతరం బెదిరింపులకు గురిచేస్తున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు. అంతే కాకుండా, గ్రామానికి ఎలాంటి సంబంధం లేని కొంతమంది బయటి వ్యక్తులను పాఠశాల మీదికి ప్రోత్సహిస్తూ, అవాకులు చవా కులు పేలుస్తూ పాఠశాల వాతావరణాన్ని విషతుల్యం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఉపాధ్యాయుడి పూర్వ చరిత్రను పరిశీలిస్తే దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.ఇతను గతంలో పని చేసిన ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు రాకుండా చేసి, వాటిని 'జీరో ఎన్ రోల్ మెంట్' స్కూళ్లుగా మార్చాడనే ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ప్రత్యక్ష రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం వల్ల గతంలో రెండుసార్లు సస్పెండ్ కూడా అయినట్లు సమాచారం.పాఠశాలలో తరగతి బోధనను పూర్తిగా పక్కన బెట్టి, విద్యార్థుల మధ్య క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ బడిని అస్థిరపరచడమే పనిగా పెట్టుకున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. మా ఊరి బడిని మేము కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎంతమందికో చదువు చెప్పిన బడికి ఇటువంటి 'చీడపురుగు ఉపాధ్యాయుని వల్ల చెడుపేరు రావడం మేము సహించలేం అంటూ గ్రామస్థులు మండిపడుతున్నారు.బోధనను గాలికి వదిలేసి, తోటి ఉపాధ్యాయులను, హెచ్ ఎంను మానసిక ఆందోళనకు గురిచేస్తూ పాఠశాల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న ఆ ఉపాధ్యాయుడిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ ఉపాధ్యాయుడిని వెంటనే ఈ పాఠశాల నుండి బదిలీ చేసి, గ్రామంలో విద్యా వాతావరణాన్ని కాపాడాలని పాఠశాల యాజమాన్య కమిటీ మరియు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పుట్టిన గడ్డ రుణం తీర్చుకోండి

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 3 :




అనేక కష్టనష్టాలకోర్చి ఖండాంతరాలు దాటి ఉన్నత శిఖరాలకు చేరుకున్న ప్రవాస భారతీయు లు తాము సాధించిన విజ్ఞానాన్ని, మేధస్సును సొంత రాష్ట్రం, పుట్టిన గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ కన్వెన్షన్ సెంట ర్‌లో అట్టహాసంగా జరిగిన 19వ 'ఆటా' జాతీయ మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిం చారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాక ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో దీటుగా తెలంగాణ రాష్ట్రం పోటీపడే స్థాయికి తీసుకెళ్తున్నామని, ఈ క్రమంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రవాసులు ముందుకు రావాల ని కోరారు. 'మీ కోసం సింగిల్ విండో విధానాన్ని ఏర్పాటు చేశాం. అన్ని అనుమతులు వెంటనే ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పారిశ్రామికంగా, సామాజికంగా మీరు చేపట్టే ప్రతి కార్యక్రమంలో మేము వెన్నంటి ఉంటాం. మిమ్మల్ని ప్రత్యేకంగా ఆహ్వానించాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఇక్కడికి పం పించారు' అని డిప్యూటీ సీఎం చెప్పారు. తెలంగా ణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆ ర్థిక వ్యవస్థగా మలచాలనే స్పష్టమైన ప్రణాళికతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్ర భుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో నేడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వనరులను సద్వినియోగం చేస్తూ పాలన సాగుతోందన్నారు. పెట్టుబడులకు, పరిశ్రమలకు అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం వేగంగా దూసుకెళ్తోందని వివరించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరానికి మణిహారంగా ఉన్న 56 కి.మీ మూసీ నదిని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో సుందరీకరిస్తున్నామని, స్వచ్ఛమైన నీరు పారేలా ప్రక్షాళన చేసి నగర రూపురేఖలు మార్చబోతున్నామని వెల్లడించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం నేడు తెలంగాణకు పెద్ద ఆస్తులుగా మారాయని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ ఔటర్ రింగ్ రోడ్డును దాటి మిగతా జిల్లాలను కలుపుతూ ట్రిపుల్ ఆర్(రీజినల్ రింగ్ రోడ్) నిర్మిస్తున్నామని, వాటిని అనుసంధానం చేస్తూ కొత్తగా 36 రేడియల్ రోడ్లను ప్లాన్ చేశామని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు దీటుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఆ ప్రాంతాన్ని ఆనుకుని సరికొత్తగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్ర ప్రగతికి మానవ వనరుల అభివృద్ధే కీలకమని నమ్మిన ప్రభుత్వం అందుకోసం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు భట్టి తెలిపారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు సైతం అమెరికా దాకా ఎదిగి ప్ర పంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలన్న ఉద్దేశంతోనే ఒకేసారి వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బృహత్తర యజ్ఞంలో ప్రవాసులు భాగస్వాములు కావాలని, ఏ మూలాల నుంచి వచ్చారో ఆ మూలాలను మర్చిపోకుండా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### ఎన్నారైల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన ప్రత్యేక వ్యవస్థ

ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రవాసులు.. తమ సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక వేదిక కావాలని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన.. ప్రపంచంలో ఎక్కడున్న తెలంగాణ వాసులైనా తమ ఇబ్బందులను లేదా రాష్ట్రంలో ఉంటున్న తమ తల్లిదండ్రుల సమస్యలను ఈ ప్రత్యేక వ్యవస్థ దృష్టికి తీసుకొస్తే వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కొనసాగుతోందని ప్రవాసులకు గుర్తుచేశారు. తెలంగాణ పౌరులు ప్రపంచంలో ఏ నలుమూలల ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకునే సదుపాయం అందుబాటులో ఉందన్నారు. ప్రవాసులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భట్టి విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి హైదరాబాద్‌లో 'బ్రిక్స్' సమావేశం

- ఏసీడబ్ల్యూజీ రెండో సమావేశానికి భారత్ ఆతిథ్యం

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 3 :

బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం(ఏసీడబ్ల్యూజీ) రెండో సమావేశానికీ, ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశానికీ భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సిబ్బంది, శిక్షణ విభాగం(డీవోపీటీ) ఆతిథ్యమివ్వనుంది. బ్రిక్స్-2026కు భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో ఈనెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో ఈ సమావేశాలు జరుగుతాయి. బ్రిక్స్ ఇతివృత్తమైన 'స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం స్ఫూర్తిగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సిబ్బంది, శిక్షణ విభాగం కార్యదర్శి రచనా షా ప్రారంభిస్తారు. బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులతో పలు సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. జూన్ లో వర్చువల్‌గా జరిగిన బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం మొదటి సమావేశం ఫలితాల ఆధా రంగా హైదరాబాద్ సమావేశం జరుగుతోంది. ఆస్తుల రికవరీ, సీమాంతర అవినీతిని ఎదుర్కోవడం, పాలనలో పారదర్శకతనూ, జవాబుదారీతనాన్నీ పెంపొందించడంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంపై బ్రిక్స్ సభ్యదేశాలు చర్చిస్తాయి. అవినీతి కేసుల్లో పరారీలో ఉన్న నేరస్తుల ఆచూకీని గుర్తించేందుకు, అప్పగింత ప్రక్రియలకు మద్దతు ఇవ్వడానికి అనధికారిక సహకారాన్ని బలోపేతం చేయడం.. ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ ద్వారా సమాచారాన్ని పంచుకోవడం.. కార్యాచరణ సహకారాన్ని విస్తరించడం.. ఫిన్‌టెక్, డిజిటల్ ఆస్తులు, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక అవినీతిని నివారించడంలో, ఎదుర్కోవడంలో అనుభవాలనూ, ఉత్తమ పద్ధతులనూ పంచుకోవడం. ఆవిష్కరణ, సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా నైతిక పరిపాలన అనే అంశంపై ఈనెల 5న ప్రత్యేక అనుబంధ కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. డిజిటల్ ప్రభుత్వ కొనుగోళ్ల వ్యవస్థ, పౌర భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం, పరిపాలనలో నిజాయతీని బలోపేతం చేయడానికి ఆవిష్కరణాత్మక విధానాలతో సాంకేతిక ఆధారిత పరిపాలనపై తమ అనుభవాలను పంచుకోవడానికి బ్రిక్స్ సభ్యులకు వేదికగా ఈ అనుబంధ కార్యక్రమం నిలుస్తుంది. చర్చలు, అనుభవాలను పంచుకోవడం, సహకార కార్యక్రమాల ద్వారా బ్రిక్స్ దేశాల మధ్య ఆచరణాత్మక సహకారాన్ని ప్రోత్సహించాలనే భారత్ చిత్తశుద్ధిని హైదరాబాద్ సమావేశం తెలియజేస్తోంది.




## దరఖాస్తులకు రేపు చివరి తేదీ

- అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబీఏ, ఎంబీఏ, హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ ప్రవేశ పరీక్ష

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 3 :

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబీఏ, ఎంబీఏ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5 చివరి తేది అని ఓపెన్ వర్సిటీ విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఎంబీఏ లోగాని, ఎంబీఏ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ లో చేరాలంటే తెలంగాణ ఐసెట్ లోగాని, ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ ప్రరీక్షలోగానీ తప్పని సరిగా అర్హత సాధించాలి. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ దరఖాస్తు చేయాలంటే డిగ్రీలో 50 శాతం మార్కులు సాధించాలి. ఎస్సీ, ఎస్టీ లకు 45 శాతం మర్కులు తప్పనిసరి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారు అపోలో హాస్పిటల్, కిమ్స్, దక్కన్ మెడికల్ కాలేజీలోని ఎంబీఏ, ఆర్‌వీఎం హాస్పిటల్, రెనోవా హాస్పిటల్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ అడ్మిషన్ పొందవచ్చు. యూనివర్సిటీలోని జనరల్ ఎంబీఏలో చేరాలన్నా ఈ ప్రవేశ పరీక్ష రాయలన్నారు. వివరాలకోసం 040-23680333 / 555 నంబర్లకు కాల్ లేదా www.braouonline.in లో వివరాలు పొందాలన్నారు.

## మేచరాజుపల్లి అంగన్ వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

తొర్రూరు, ప్రభాతగమనం :

నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి ఎస్సీ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్ వాడీ టీచర్ ఎల్తూరి సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హాజరై చిన్నారులకు, తల్లులకు తల్లిపాలతో కలిగే ప్రయోజనాను వివరించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించే అమూల్యమైన ఆహారమని పేర్కొన్నారు. శిశువు జన్మించినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని, ఆ తరువాత ఏడో నెల నుంచి వైద్యుల సూచనల మేరకు అనుబంధ పోషకాహారం ప్రారంభించి, రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగించాలని తెలిపారు. పిల్లల తల్లులు తమ ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యవంతమైన తల్లే ఆరోగ్యవంతమైన బిడ్డకు పునాది అని ఆమె అన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కేంద్రం చిన్నారులు, తల్లులు, స్థానిక మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.







## రూ.కోటి బీమా చెక్కు అందజేత

- రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అందజేసిన డీజీపీ

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 3 :

విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన మల్కాజిగిరి కమిషనరేట్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వి. చరణ్‌కుమార్ (పీసీ-8968) కుటుంబ సభ్యులకు డీజీపీ సి.వి. ఆనంద్ రూ.1 కోటి బీమా చెక్కును అందజేశారు. మల్కాజిగిరి కమిషనరేట్ 2018 బ్యాచ్‌కు చెందిన చరణ్‌కుమార్ ఈగల్ ఫోర్స్‌లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. 2025 సెప్టెంబర్ 22-23 తేదీల అర్ధ రాత్రి విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా మహారాష్ట్రలోని దేవార్కర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కుడికాలు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. మొదట స్థానికంగా ప్రథమ చికిత్స అందించిన అనంతరం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచనల మేరకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించగా, చికిత్స అనంతరం 2025 అక్టోబర్ 28న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికే అకస్మాత్తుగా కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మళ్లీ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయన మృతిచెందినట్లు ప్రకటించారు. కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ షాండిల్య, ఎస్పీ రఘువీర్, అదనపు ఎస్పీ కృష్ణమూర్తి తదితర అధికారులు ఎస్‌బీఐతో సమన్వయం చేసి బీమా క్లెయిమ్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## శిశువులకు తొలి రక్షణ తల్లిపాలే

- ప్రతి తల్లి ఆరోగ్యం— ప్రతి శిశువు భవిష్యత్తుకు బలమైన పునాది
- ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి

హనుమకొండ, ప్రభాతగమనం ఆగస్టు 3:



శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి, ఎదుగుదలకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు. ప్రతి తల్లి తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, శిశువులకు సమయానుకూలంగా తల్లిపాలు అందించాలని సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం హనుమకొండ గోపాల్‌పూర్‌లోని ఎంపీపీఎస్ ప్రాంగణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాశన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు తన చేతుల మీదుగా అన్నప్రాసనం చేయించి ఆశీర్వదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించే అమూల్యమైన ఆహారమని పేర్కొన్నారు. శిశువు జన్మించినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని, ఆ తరువాత ఏడో నెల నుంచి వైద్యుల సూచనల మేరకు అనుబంధ పోషకాహారం ప్రారంభించి, రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగించాలని తెలిపారు. పిల్లల తల్లులు తమ ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యవంతమైన తల్లే ఆరోగ్యవంతమైన బిడ్డకు పునాది అని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా గోపాల్‌పూర్ ఆరోగ్య కేంద్రం-1 పరిధిలోని చిన్నారులకు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ చేతుల మీదుగా అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అంగన్‌వాడీ సూపర్వైజర్లు జ్యోతి, ఝాన్సీ, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రీతి, జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, సమత, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి

- టి-ఫైబర్ పనులను గడువులోగా పూర్తి చేయాలి
- అధికారులకు సీఎస్ సంజయ్ ఆదేశం

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 3:

రాష్ట్రంలో మీ-సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంకు గ్రూపునకు చెందిన డిజిటల్-ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సోమవారం సమావేశమయ్యారు. డిజిటల్ ఇండియా-వికసిత్ భారత్-2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీ-సేవ కేంద్రాల ఆధునికీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు(ఏఐ), సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి రంగాల్లో ప్రపంచ బ్యాంకు అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ రంగంలో పెట్టుబడులకు హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయన్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు(డీపీఆర్) సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.



టి-ఫైబర్‌పై సమీక్ష అనంతరం టి-ఫైబర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవల విస్తరణ తదితర అంశాలపై సమీక్షించారు. టి-ఫైబర్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, టి-ఫైబర్ ఎండీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

- ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుతున్న ముఖ్యమంత్రి
- నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ
- యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆగ్రహం




హైదరాబాద్,ప్రభాతగమనం, ఆగస్టు 3 :

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట ప్రచారంతో కాంగ్రెస్ ఊదరగొట్టిందని విమర్శించారు. జా బ్‌లు భర్తీ చేయకపోవడంతో ఓ యువకుడు ఆత్మ హత్యా యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయం తెలం గాణ భవన్‌లో కెటీఆర్ డియా సమావే శంలో మాట్లాడారు. రాష్ట్రంలో 20వేల పోలీసు ఉద్యో గాల ఖాళీలు ఉంటే.. 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడమేంట న్నారు. ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావాలని.. ఇంజినీ రింగ్ గ్రాడ్యుయేట్లను క్రిమినల్ వేస్ట్ అని సీఎం అంటున్నారు. ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడు తు న్నారని మండిప డ్డారు. సీఎం వ్యాఖ్యలపై రా హుల్ గాంధీ స్పందించరా..? యూత్ డిక్ల రేషన్‌లో కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చి ఒక్కటైనా నెరవేర్చిందా..? అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డే క్రిమినల్ వేస్ట్ అంటూ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివారో కూడా నాకు డౌటే. ఆయన ఎన్నికల నామినే షన్ పత్రం సొంతంగా నింపుకోగలరా?. ఆయన ఒక్క ఇంట ర్వ్యూకైనా వెళ్లారా..?‘ అని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై తీవ్ర విమ ర్శలు చేశారు. రాష్ట్రంలో యువత తీవ్ర నిరాశలో ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని యువత ఒక రకమైన నిర్వేదంలో ఉందన్నారు. దేశ రాజకీయాలను గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ విష యం అర్థమవుతోందని.. ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు అలవాటుగా మారిం దన్నారు. అసెంబ్లీలో ప్ర భుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ను ప్ర స్తావిస్తూ.. రెండేళ్ల క్రితం కూడా ఉద్యోగాల భర్తీపై హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రచార సభల్లో ఇచ్చిన హామీలకు విలువ లేకపోయినా, కనీసం శాసనసభలో ఇచ్చిన మాటకైనా విలువ ఉండాలని అన్నారు. ఇటీవల ఖమ్మంలో వేణు అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనను ప్రస్తావిం చిన కేటీఆర్.. అతడు రాసిన సూసైడ్ నోట్‌లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చేరే వరకు షేర్ చేయాలని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ లేఖలో తమను కూడా ప్రస్తావించారని, అయితే అది సాధారణ సూసైడ్ నోట్ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాసిన చార్జ్‌షీట్‌లాంటిదని అన్నారు. అశోక్‌నగర్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన ఉద్యోగ హామీలను గుర్తు చేస్తూ.. ఉద్యోగాలు ఇవ్వకపోతే రాహుల్ గాంధీ ఇప్పుడు తెలంగాణకు ఎందుకు రావడం లేదు.? ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో అక్కడికి వెళ్లరు.. కానీ తమ ప్రభుత్వం లేని రాష్ట్రాల్లో మాత్రం రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరుగుతారంటూ విమర్శించారు. చివరగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.




## ఈనెల 10న 'జైల్ భరో'ను
# జయప్రదం చేయండి

- సీఐటీయూ, రైతు సంఘాల పిలుపు
- కార్మిక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని గార్లలో సెమినార్

గార్ల, ఆగస్టు 3 (ప్రభాత గమనం ):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న కార్మిక, రైతు మరియు పేదల వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న తలపెట్టిన 'జైల్ భరో' కార్యక్ర మాన్ని వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం గార్ల మండల పరిధిలోని సీపీఎం కార్యాలయంలో వి.పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సమగ్ర సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను, వీబీజీ గ్రామ్ జీ, విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు మరియు ఆహార భద్రత చట్టం వంటి పేదల వ్యతిరేక విధానాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడితేనే ఈ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోగలమని వారు స్పష్టం చేశారు. ఆగష్టు 10న నిర్వహించే జైల్ భరోతో ప్రభుత్వాలకు కన్నువిప్పు కలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతితో పాటు ప్రజా సంఘాల నాయకులు గడ్డిపాటి రాజారావు, బొబ్బా ఉపేందర్ రెడ్డి, సీహెచ్. ఎల్లయ్య, ఎస్.కే. బాజీ, సీహెచ్. మౌనిక, ఎం. నాగమణి, కే. మహేశ్వరరావు, కై బాబు, నంద్యా, జీ. వీరభద్రం, జే. సత్యం, బీ. వీరన్న, సమ్మయ్య, కేసీఆర్, ఇస్తారి, రామయ్య మరియు రైతు, సీఐటీయూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రం రైతు వ్యతిరేక విధానాలపై
# పోరాటాలకు సిద్ధం కావాలి

- రైతన్నలను దివాళా తీయించేందుకు బీజేపీ కుట్ర : జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న
- ఘనంగా తెలంగాణ రైతు సంఘం 9వ మండల మహాసభ

గార్ల,ఆగస్టు 3 (ప్రభాత గమనం ):

దేశానికి అన్నం పెట్టే రైతన్నను దివాళా తీయించేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారానే తిప్పికొట్టాలని తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న పిలుపునిచ్చారు.సోమవారం గార్ల మండల కేంద్రంలోని మంగపతి రావు భవనంలో బొబ్బా ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం 9వ మండల మహాసభ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన శెట్టి వెంకన్న మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 'విత్తన చట్టం' పేరుతో రైతాంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తూ, కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేలా బిల్లులను తీసుకొస్తోందని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కుదేలు చేసి, బడా కార్పొరేట్ సంస్థలకు భూములను కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అంతకుముందు రైతు సంఘం జెండాను సీనియర్ నాయకులు కందునూరి మహేశ్వరరావు ఎగురవేశారు. ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి పాల్గొని సౌహార్ద్ర సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గడ్డిపాటి రాజారావు, నాయకులు పి. వీరభద్రం, వి.పి. వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాస్, జె. సత్యం, రామయ్య, సిహెచ్. ఎల్లయ్య, కైబాబు, సిహెచ్. బాబు, సమ్మయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా రైతులు, వ్యవసాయదారులు పాల్గొన్నారు.






# రేపు గార్లలో శ్రీ ముత్యాలమ్మ బోనాలు

- భక్తులు, ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి
- గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజాసంఘాల పిలుపు

గార్ల, ఆగస్టు 3 (ప్రభాత గమనం ):

మండల కేంద్రమైన మేజర్ గార్ల గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల ఆగస్టు 5వ తేదీ (బుధవారం) నాడు జరగనున్న ఈ వేడుకలను దిగ్విజయం చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ వృత్తి సంఘాల నాయకులు మరియు అధికారులు కోరారు.తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని పురస్కరించుకుని ఈ ఏడు కూడా ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించేందుకు గ్రామం సిద్ధమవుతోంది. ఆగస్టు 5న ఉదయం నుంచే భక్తులు బోనాలు, మంగళవాయిద్యాలు, మేళతాళాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకోనున్నారు.ఈ సందర్భంగా గార్ల గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లు, పాలకవర్గం, గౌడ, కుమ్మరి, చాకలి తదితర కులవృత్తి సంఘాల నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా మాట్లాడారు. గ్రామంలో ఆయురారోగ్యాలు, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకుంటూ నిర్వహిస్తున్న ఈ ముత్యాలమ్మ బోనాల పండుగలో భక్తులందరూ ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## దంతాలపల్లి ఎంపీడీవోగా
# తేజావత్ సక్రియా బాధ్యతలు

మహబూబాబాద్ ఆగస్టు 3(ప్రభాత గమనం):

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల నూతన ఎంపీడీవోగా తేజావత్ సక్రియ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా వైరా మండలం నుంచి బదిలీపై దంతాలపల్లికి వచ్చిన ఆమె అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తానని నూతన ఎంపీడీవో తేజావత్ సక్రియ పేర్కొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ స్టర్ ఎన్ కౌంటర్

హైదరాబాద్ ఆగస్టు 03(ప్రభాత గమనం):

జార్ఖండ్ కు చెందిన మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ సుజిత్ సిన్హా, పోలీసుల ఎన్‌కౌంటర్ లో మృతి చెందాడు, ఆదివారం రాత్రి సుజిత్ ను సాహిబ్‌గంజ్ డివిజనల్ జైలు నుంచి ధన్‌బాద్,కు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసు కుంది. మార్గమధ్యలో సుజిత్ మరుగుదొడ్డికి వెళ్లాలని కోరడంతో పోలీసులు వాహనం ఆపారు. అదే అదనుగా భావించిన అతడు ఓ పోలీసు వద్ద ఉన్న రైఫిల్‌ను లాక్కొని చీకట్లోకి పరుగెత్తాడు. పోలీసులు అతడిని వెంబడించడంతో వారిపైకి కాల్పులు జరిపాడు. దాంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం అతడిపై ఎదురు కాల్పులు జరిపారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన సుజీత్‌ను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించా రు. ఘటన అనం తరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పోలీసులు అదుపు లోకి తీసు కున్నారు. జైల్ ఉన్నతాధికా రులు అక్కడికి చేరుకుని ఘటనపై సమీక్ష నిర్వహించా రు. సుజిత్ సిన్హాపై హత్యలు, వసూళ్లు, ఇతర నేరాలకు సంబంధించిన అనేక కేసులు నమోదై ఉన్నాయి. చాలా కాలంగా అతడు జార్ఖండ్ పోలీసుల మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు.

## నిమ్స్ వైద్య బృందానికి
# సీఎం అభినందనలు

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 3 :

హైదరాబాద్ నిమ్స్ లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తోపాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో అత్యాధుని క వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్ లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికిపైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించా ల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్ ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

# చట్టాలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్
- పోలీస్ స్టేషన్ సిబ్బందికి వారంరోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ డా.శబరీష్




మహబూబాబాద్ ఆగస్టు 3(ప్రభాత గమనం):

పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, ముఖ్యంగా స్టేషన్ రైటర్ల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరచడం, దర్యాప్తు ప్రమాణాలను పెంపొందించడం, రికార్డుల నిర్వహణలో నైపుణ్యం సాధించడం, చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించడం, ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా వారంరోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డా. శబరీష్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని 2018, 2020, 2024 బ్యాచ్‌లకు చెందిన పోలీసు సిబ్బందికి నిర్వహిస్తున్నారు. అనుభవజ్ఞులైన పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగనుంది. ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు పర్యవేక్షణలో, ఇద్దరు ఏఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ట్రైనర్లుగా వ్యవహరిస్తూ పోలీసు స్టేషన్ విధులు, దర్యాప్తు విధానాలు, రికార్డుల నిర్వహణ, చట్టాల అమలు, ఎఫ్ఐఆర్ నమోదు, కేసు డాక్యుమెంటేషన్, కోర్టు సంబంధిత ప్రక్రియలు, ప్రాక్టికల్ అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరగాలంటే ప్రతి కేసు చట్టబద్ధంగా, పారదర్శకంగా, నాణ్యతతో దర్యాప్తు జరగాలని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమం (బిఎస్ఏ)తో పాటు ఇతర సంబంధిత చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం స్వీకరించి, ఎఫ్ఐఆర్ నమోదు, కేసు డైరీ నిర్వహణ, దర్యాప్తు నివేదికల తయారీ, కేసు ఫైళ్ల నిర్వహణ, సాక్ష్యాల సేకరణ, సాక్షుల వాంగ్మూలాల నమోదు, చార్జ్‌షీట్లు సిద్ధం చేయడం, కోర్టు సంబంధిత పత్రాలను సక్రమంగా రూపొందించడం వంటి అంశాలపై ఈ శిక్షణలో సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్టేషన్ రైటర్ల బాధ్యతల గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, పోలీస్ స్టేషన్ పరిపాలనలో వారి పాత్ర అత్యంత కీలకమని అన్నారు. జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు ఫైళ్లు, అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, బెయిల్ పత్రాలు, సమన్లు, వారెంట్లు, కోర్టు రికార్డులు, వివిధ రిజిస్టర్ల నిర్వహణ వంటి అన్ని అధికారిక పత్రాలను చట్టబద్ధంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాల్సిన బాధ్యత స్టేషన్ రైటర్లపై ఉంటుందని తెలిపారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి పత్రాన్ని నిర్దేశిత సమయంలో సిద్ధం చేయాలని, చట్టాల్లో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని, పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ విధులను కేవలం బాధ్యతగా కాకుండా ప్రజాసేవగా భావించాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతిరోజు విధుల్లో అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ ద్వారా పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలు, దర్యాప్తు సామర్థ్యం, రికార్డుల నిర్వహణలో నాణ్యత మరింత మెరుగుపడి, ప్రజలకు అందించే సేవల ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేర్చుకున్న అంశాలను రోజువారీ విధుల్లో అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని సూచించారు.

4

ప్రభాత గమనం

వరంగల్, మంగళవారం, 04-08-2026

## తెలంగాణలో చారిత్రక కట్టడాల

# పరిరక్షణకు పెద్దపీట

- పాఠశాలల్లో డిజిటల్ విద్యా విధానం విస్తరణకు కేంద్రం చర్యలు
- లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మంత్రుల వివరణ

**న్యూఢిల్లీ ఆగస్టు 3(ప్రభాత గమనం) :**

దేశవ్యాప్తంగా చారిత్రక సంపద పరిరక్షణతో పాటు, విద్యారంగంలో ఆధునిక సాంకేతికతను జోడించి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు... ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో సోమవారం అడిగిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు వివరాలు వెల్లడించింది. పర్యాటక రంగం బలోపేతానికి చర్యలు, డిజిటల్ విద్యాబోధన తీరుతెన్నులపై వేర్వేరుగా అడిగిన ప్రశ్నలకు.. కేంద్ర విద్యా శాఖ మంత్రి జయంత్ చౌదరి, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు.

### చారిత్రక కట్టడాల పరిరక్షణకు నిధులు...

దేశవ్యాప్తంగా పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిధిలో ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. దేశంలో మొత్తం 3,688 కేంద్ర రక్షిత స్మారక చిహ్నాలు, ప్రదేశాలు ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రక కట్టడాల పరిరక్షణకు హైదరాబాద్ సర్కిల్ ద్వారా గడచిన ఐదేళ్లలో (2021-22 నుండి 2025-26 వరకు) కేటాయించిన నిధులు మరియు వ్యయానికి సంబంధించిన వివరాలను ఆయన పేర్కొన్నారు.

### తెలంగాణ (హైదరాబాద్ సర్కిల్) పరిధిలో గత ఐదేళ్ల బడ్జెట్ కేటాయింపులు ఇలా....

2021-22లో రూ. 7 కోట్లుగా ఉన్న కేటాయింపులు,2022-23 నాటికి రూ. 15.50 కోట్లకు పెరిగాయని,2025-26లో రూ. 14.93 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. 'అడాప్ట్ ఎ హెరిటేజ్ 2.0' కింద చారిత్రక ప్రదేశాల్లో వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### పాఠశాలల్లో డిజిటల్ విద్యకు ప్రోత్సాహం

పాఠశాలల్లో డిజిటల్ విద్యను మరింత విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వివరాలు కోరారు.జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా పాఠశాలల్లో డిజిటల్ విద్యను ప్రోత్సహించడానికి బడ్జెట్ కేటాయించినట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు.

### తెలంగాణ డిజిటల్ మౌలిక వసతులు....

రాష్ట్రంలో మొత్తం ఎంపిక చేసిన పాఠశాలలు 41,762 ఉండగా.. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందించే దిశగా 2,104




స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటయ్యాయి. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 20,490 పాఠశాలల్లో కంప్యూటర్ సౌకర్యం అందుబాటులోకి రాగా, 15,535 పాఠశాలలకు ఇంటర్నెట్ సేవలు అనుసంధానించబడ్డాయని మంత్రి తెలిపారు.

### ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ....

రాష్ట్రంలో డిజిటల్ బోధనపై శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోందని తెలిపారు. 2020-21లో 2,980 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణను అందుకోగా, 2021-22 నాటికి ఈ సంఖ్య 75,735 మందికి చేరిందని, 2022-23లో 31,273 మంది, 2023-24లో 448 మంది, 2024-25లో 16,618 మంది, 2025-26లో 22,519 మంది ఉపాధ్యాయులు డిజిటల్ శిక్షణను పూర్తి చేసుకున్నట్లు ఆయన వివరించారు.



## గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు

- 9 మంది గుడుంబా తయారీదారుల అరెస్టు
- 1,100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**కేసముద్రం, ప్రభాత గమనం :**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని పలు గుడుంబా తయారీ కేంద్రాలపై సోమవారం ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 కేసులు నమోదు చేసి, 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే 30 లీటర్ల నాటు సారా, 20 కిలోల బెల్లం, 5 కిలోల పటిక స్వాధీనం చేసుకుని, 1,100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ హెచ్. దత్తురాజు గౌడ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె. నవీన్ కుమార్, మహబూబాబాద్ డీపీఈఓ పి. కరంచంద్ ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలంలోని గిర్ని తండా, ఎన్‌టీఆర్ నగర్, కట్టుకాలువ తండా, బ్రహ్మంగారిగుడి తండా, కొత్తూరు గ్రామాలతో పాటు ఇనుగుర్తి మండలం లాలు తండా లో ఈ దాడులు చేపట్టారు. కేసులు నమోదైన వారిలో బానోత్ సరస్వతి, ఆం గోత్ విజయ, భానోత్ బద్రి, నూనె ముత్తమ్మ, జాటోత్ బంగారి, బానోత్ గా యి, వాంకుడోత్ సోనీ, భానోత్ సునీత తదితరులు ఉన్నారు. వీరిలో ఏడుగురి ని కేసముద్రం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్లు నాగయ్య, చంద్రశేఖర్, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నీరజ, ఎస్ఐ కిరీటి, గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి, ఎస్ఐ ఎస్. రాజేశ్వరి, ట్రైనీ ఎస్ఐ ఎస్. సంతోష్, కాజీపేట ఎస్ఐ తిరుపతి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి మాట్లాడుతూ... నాటుసారా తయారీ, విక్రయం, కొనుగోలు, రవాణాతో పాటు తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక, చెక్కర, ఈస్ట్ వంటి ముడి పదార్థాలను అక్రమంగా నిల్వ చేసినా లేదా రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అక్రమ గుడుంబా కేంద్రాలపై నిరంతర దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ఇంటర్ మార్కుల మెమోలు ఇకపై చిరగవు, తడవవు

**హైదరాబాద్ ఆగస్టు 3(ప్రభాత గమనం):**

ఇంటర్ మార్కుల మెమోలు ఇకపై చిరగవు, తడవవు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థుల మార్కుల మెమోలను ఇకపై మరింత మన్నికగా ఉండేలా ప్రత్యేక నాన్-టియరబుల్ టెక్నాలజీతో అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరం నుంచి వర్షాలు, నిర్లక్ష్యం వల్ల సర్టిఫికెట్లు దెబ్బతినే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రత్యేక సింథటిక్ షీట్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో రూపొందించే ఈ మెమోలు సులభంగా చిరిగిపోవు, నీటిలో తడిసినా దెబ్బతినవు. సుమారు నాలుగు లక్షల మంది ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు కొత్త మెమోలు ఆగస్టు 15లోపు అందనున్నాయి.






## ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం వ్యాఖ్యలు

# అహంకారపూరితం

- క్రిమినల్ వేస్ట్" వ్యాఖ్యలపై విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- హామీలు నెరవేర్చలేకనే ప్రభుత్వం ఆడుతున్న డ్రామాలు
- మీడియా సమావేశంలో మాజీ ఎంపీటీసీ రమేష్

**గార్ల,ఆగష్టు 3 (ప్రభాత గమనం:**

తెలంగాణ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "క్రిమినల్ వేస్ట్" అంటూ వ్యాఖ్యానించడం రాష్ట్ర ప్రభుత్వ అజ్ఞానానికి, అహంకారానికి పరాకాష్ట అని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక ముఖ్యమంత్రి, దేశ భవిష్యత్తుకు వెన్నెముకగా నిలిచే యువతను కించపరిచేలా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు.గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శీలంశెట్టి రమేష్ మాట్లాడుతూ... అష్టకష్టాలు పడి రేయింబవళ్లు శ్రమించి సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థులను, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల ఆశయాలను అవమానించేలా సీఎం మాట్లాడటం ఆయన నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.దేశం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమైనది. ప్రాజెక్టుల నిర్మాణం నుంచి డిజిటల్ విప్లవం వరకు, అంతరిక్ష పరిశోధనల నుంచి కృత్రిమ మేధ వరకు ప్రతి రంగంలోనూ మన ఇంజనీర్లు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం మన యువత నైపుణ్యాలను గుర్తించి అత్యున్నత పదవులు కట్టబెడుతుంటే... స్వరాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం వారిని 'వేస్టులు' అనడం అత్యంత విచారకరం, దుర్మార్గం" అని శీలంశెట్టి రమేష్ తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నైపుణ్యాభివృద్ధిని అందించలేక, ఉద్యోగ అవకాశాలు కల్పించలేక ప్రభుత్వం తన దివాలాకోరుతనాన్ని కప్పిపుచ్చుకోవడానికే విద్యార్థులపై ఇటువంటి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తూ వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు.ఇంజనీరింగ్ విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సీఎం వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలి. రాష్ట్రంలోని భావి ఇంజనీర్లను అవమానించినందుకు గాను రేవంత్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలి.

## నిర్ణీత గడువులోగా 'సర్' పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.

**మహబూబాబాద్, ఆగస్టు 3(ప్రభాత గమనం):**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం, హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్, మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ/ఏఎస్‌డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఫోటో మిస్ మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరి చేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశాల ఫోటోగ్రాఫ్, సంతకాలు, ఇతర వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. పెండింగ్ డిజిటలైజేషన్ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు, ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం కచ్చితంగా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ. కె. అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## కేసముద్రంలో జనసంద్రమైన గీతన్నల చైత్రయాత్ర

- కేజీకేఎస్ రాష్ట్ర బృందానికి గజమాలతో ఘన స్వాగతం పలికిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్
- గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి
- రాష్ట్ర నాయకులు రమణ, వెంకటేశ్వర్లు
- డిమాండ్లను ఎంపీ వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం : సమ్మయ్య గౌడ్

**కేసముద్రం,ఆగష్టు 3 (ప్రభాత గమనం):**

గీత కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన "అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర" కేసముద్రంలో హోరెత్తింది. కెజి కెఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రకు మండల వ్యాప్తంగా గౌడ సమాజం, గీత కార్మికులు బ్రహ్మరథం పట్టడంతో కేసముద్రం పరిసరాలు జనసంద్రంగా మారాయి.మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభమైన ఈ బస్సు యాత్ర సోమవారం కేసముద్రం చేరుకుంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సుమారు 1,000 ద్విచక్ర వాహనాలు, 2,000 మందికి పైగా గౌడన్నలు, యువకులతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కేసముద్రం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో కెజికెఎస్ రాష్ట్ర బృందానికి భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రారంభమైన ర్యాలీ ఫ్లైఓవర్ మీదుగా సాగి, అంబేద్కర్ మరియు జ్యోతిరావు పూలే సెంటర్లకు చేరుకుంది. నాయకులు డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కెజికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గీత కార్మికులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు.ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలి. పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ఈత చెట్లు ఎక్కే కార్మికులకు ఆధునిక రక్షణ కిట్లు, భద్రతా పరికరాలను ఉచితంగా అందించాలి.జనగామ జిల్లాకు 'సర్దార్ సర్వాయి పాపన్న' పేరు ప్రమోదించాలి.హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... గీత కార్మికుల న్యాయపరమైన డిమాండ్లకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు."కెజికెఎస్ ప్రతిపాదించిన డిమాండ్లను స్థానిక



ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ల సహకారంతో.. రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం. వారి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తాం."రాబోయే తరాల భవిష్యత్తు కోసం గౌడ సమాజం విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించాలని, కులమతాలకు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోరాడి హక్కు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ బస్సు యాత్ర మరియు బహిరంగ సభలో కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు గౌని వెంకన్న, రాష్ట్ర నాయకులు బన్నీ వెంకట మల్లయ్య, వి. వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, చౌగాని సీతారాములు, ఎస్. రమేష్ గౌడ్, ఎస్. వెంకట్ గౌడ్, యమగాని వెంకన్న, గోడం వెంకటేశ్వర్లు, పానుగంటి వీరస్వామి, బుర్ర సుధాకర్, తాళ్లపల్లి నర్సయ్య, బాలబోయిన రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్‌తో పాటు సొసైటీ ప్రతినిధులు, బహుజన కుల సంఘాల నాయకులు, గౌడ యువజనులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374